
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


బుధవారం 18 సెప్టెంబర్ 2024


## తెలంగాణ రాష్ట్ర సాధనలో...

# మిలియన్ మార్చ్ కీలకం

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్.

**మర్యాద పూర్వకంగా మంత్రికి పూల మొక్కను అందజేసిన జిల్లా కలెక్టరు..ఏం.మను చౌదరి.**

**పుష్ప గుచ్ఛాన్ని మర్యాద పూర్వకంగా మంత్రికి అందజేసిన సిపి అనురాధ.**







- ఉద్యమానికి కేంద్ర బిందువు ఉస్మానియా విశ్వ విద్యాలయం.
- సకల జనుల సమ్మెలో సబ్బండ వర్గాలు.
- పకడ్బందీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం.
- నిరుపేదల స్వంత ఇంటికల నిజం చేస్తాం.
- మహిళా శక్తి పథకాన్ని ప్రవేశ పెట్టడం.
- ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం.
- తెలంగాణ దేశానికి ప్రతి రూపం.
- భిన్నత్వంలో ఏకత్వం భారతీయ విశిష్టత.
- తెలంగాణకు అఖండమైన వారసత్వం.
- పరస్పర గౌరవం విరాజిల్లుతుంది.

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళ వారం రోజున జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర , వారసత్వం ఉందన్నారు. బిన్నత్వంలో ఏకత్వం భారతీయ విశిష్టత అని పేర్కొన్నారు.భారత దేశానికి తెలంగాణ ప్రతిరూపం లాంటిదన్నారు. తెలంగాణ ప్రాంతంలో హిందూ, ముస్లిం సహజీవన సంస్కృతి పరస్పర గౌరవం ఎంతగానో విరాజిల్లుతున్నాయన్నారు.

గొప్ప చారిత్రాత్మక వారసత్వం, మహోన్నత పాలన విధానాలకు కొలువైన తెలంగాణ 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17 న సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజలచే పాలించబడే ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు.


వివరాలు 3లో


# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో జి ఐ ఐ సీ చైర్మన్ టీ .నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా ఎస్పీ రూపేష్, లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్ర హానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


వివరాలు 7లో




## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి




వివరాలు 2లో

# పోరాటాల పురిటి గడ్డ వీర బైరాన్ పల్లి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : పోరాటాలకు పురిటి గడ్డ వీర బైరాన్ పల్లి అని తెలంగాణ అంటేనే పోరాటం. తెలంగాణ అంటేనే ధిక్కారస్వరం. తెలంగాణ అంటే ఆత్మగౌరవం అని తెలంగాణ పోరాట చరిత్రను ప్రపంచ నలు దిశల చాటి చెప్పే విధంగా పోరాటాలు చేసిన ఎంతోమంది పోరాట యోధులు పుట్టిన పురిటిగడ్డ తెలంగాణను రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి అన్నారు. మంగళవారం దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామాన్ని బీసీ కమిషన్ సభ్యురాలు సందర్శించి గ్రామంలో ఉన్న బురుజు వద్ద అమరవీరుల స్థూపాల వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం గురించి వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సమరయోధులను సమరయోధుల కుటుంబాలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాల లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణలో అనేక పోరాటాలకు బైరాన్ పల్లి పోరాటం స్ఫూర్తినిచ్చిందని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా ఆనాలను పణంగా పెట్టి బైరాన్ పల్లి ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బైరాన్ పల్లి పోరాట చరిత్రను భావితరాలకు తెలియపరచినందుకు పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా బైరాన్ పల్లి పోరాటస్ఫూర్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో తాను ముఖ్య భూమిక పోషించినట్లు తెలిపారు. పోరాటానికి గుర్తుగా తమను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ సభ్యురాలుగా నియమించినట్లు తెలిపారు. అంతకుముందు బాలలక్ష్మికి దూల్మిట్ట తహసిల్దార్ పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, సినీ నిర్మాత జై హింద్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగరావు, మాజీ సర్పంచులు బండి శ్రీనివాస్ గౌడ్, కూకట్ల బాలరాజు యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో లిస్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ , అడిషనల్ ఎస్పీ మహేందర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,లతో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్ కోదండ రెడ్డి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. స్వేచ్ఛ స్వతంత్రం ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డమీద ఎంతోమంది త్యాగాలు చేశారు ఆ త్యాగాలు ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు.నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు.జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలనయంత్రంగానికి అభినందనలు తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులుప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయిఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అల్లాదుర్గంలోని వీరభద్ర దేవాలయం వద్ద జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలయంలో స్వామివారి చిత్రపటానికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గేష్ చారి, మల్లప్ప చారి, శేఖర్ చారి, నర్సింలు చారి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం తూప్రాన్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి వెంకటరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పర్సన్ జ్యోతి కృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కార్యాలయంలో దీపక్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో జై చంద్రారెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, ఆర్ ఐ నాగరాజు ,కౌన్సిలర్లు, జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, ప్రజాప్రతినిధులు అధికారులు మున్సిపల్ కమిషనర్ కాజా మెనుద్దీన్, మేనేజర్ రఘు వర్ధన్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశేషంగా ఆకట్టుకుంటున్న ఐడిఏ కాలనీ గణపతి

## యువజన నాయకులు అబ్దుల్ బషీర్ ఆధ్వర్యంలో అన్నదానం





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని ఐడిఏ కాలనీలో కులమతాలకు అతీతంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. స్థానిక కాంగ్రెస్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రథంపై ఆసీనుడైన మహా బొజ్జ గణపతి, విల్లు ఎక్కువ పెట్టిన శ్రీరామచంద్రుడి మూర్తులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజు బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ బషీర్ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.బొల్లారంలోనే ఈ గణపతి అత్యంత ఆకర్షనీయంగా మారింది. కార్యక్రమంలో శ్రీశ్రీ శ్రీ ఐ డి ఏ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వై. బాలయ్య, కృష్ణ గౌడ్, ఉపేందర్, హరికృష్ణ, రాజు, త్రినాథ్, ,చింటూ, అజయ్,శ్రీను, సైదులు, నాని, ప్రవీణ్, చరణ్, ,శివ, స్థానిక నాయకులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా చాలామంది మహిళలకు ఉపాధి లభిస్తుంది మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పెరటి కోళ్లను ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఇవ్వడం జరిగింది అలాగే కుట్టు మిషన్ కుట్టే వాళ్లకు చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంగన్న రమేష్ చౌహాన్ పండరి రెడ్డి దత్తు గౌడ్ మరియు ఐకెపి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర సాధనలో...

# మిలియన్ మార్చ్ కీలకం



### రాష్ట్ర రావాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్.

మొదటి పేజీ తరువాయి

ఆనాటి వీరయోధులైన మహానుభావుల%శీ%దరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు.

భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన తర్వాత 1948 నుండి 1952 వరకు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండగా, 1952 లో జరిగిన ఎన్నికలలో బూర్గుల రామకృష్ణా రావు నేతృత్వంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడి 1956 వరకు సొంత రాష్ట్రంగా హైదరాబాద్ రాష్ట్రం కొనసాగిందన్నారు.మిగులు నిధులు గల హైదరాబాద్ రాష్ట్రం ఆనాడే అభివృద్ధి దిశగా ప్రణాళికలు నిర్మించుకొని ముందుకు సాగినట్లు గుర్తుచేశారు.

రాష్ట్రాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఫజల్ అలీ కమిషన్ సూచనల మేరకు తెలుగు భాషను మాట్లాడే ఆంధ్ర రాష్ట్రం మరియు తెలంగాణను కలిపి పెద్దమనుషుల ఒప్పందంతో 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేశారని తెలిపారు.

తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతాలలో మాట్లాడే యాస, భాషలలో తేడాలు ఉండడం, ఇరు ప్రాంతాల వారు జరుపుకునే పండుగలు, వేషధారణలో కూడా తేడాలు ఉండడం మూలంగా తెలంగాణ ప్రాంత యాస, భాష, సంస్కృతి చిన్న చూపుకు గురవుతున్నాయనే భావన తెలంగాణ ప్రాంతంలో వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన దశాబ్దకాలంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమం చోటు చేసుకుందన్నారు.

పెద్దమనుషుల ఒప్పందం అమలు కాకపోవడం, ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి తెలంగాణ ప్రాంతీయేతరులను అధిక సంఖ్యలో ఉద్యోగాలలో నియమించుకోవడంతో 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు తొలి దశ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు నాయకత్వం వహించారు. తొలిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు 13 జనవరి 1969 లో యాక్షన్ కమిటీగా ఏర్పడి ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మేధావులు మరియు అన్ని వర్గాల ప్రజలు జరిపిన ఈ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర భావనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళిందన్నారు.

1971లో ఐదు సూత్రాల పథకం ప్రకటనలో ముల్కీ నిబంధనలు పునరుద్ధరిస్తామని ప్రస్తావన ఉండడంతో ఉద్యమం కొంత చల్లారిన.. ముల్కి నిబంధనలు చెల్లవని హైకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ అప్పటివరకు సమైకాంధ్రకు సపోర్ట్ చేసిన తెలంగాణ వారు మరియు తటస్థంగా తెలంగాణ ప్రముఖులు కూడా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వైపు అడుగులు వేశారన్నారు..

అప్పటి ముఖ్యమంత్రి పీవీ. నరసింహారావు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ముల్కి నిబంధనలు చట్టబద్ధమైనవని తీర్పునివ్వడంతో తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని, ఇదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థులు, యువత జై ఆంధ్ర ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు.

1971 తర్వాత తెలంగాణ ప్రాంతంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో అనేక మార్పులు జరిగాయి. దాంతో తెలంగాణ ప్రజల్లో చైతన్యం పెరడ%శీ%తో పాటు తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమ బాట పట్టారన్నారు.

జై ఆంధ్ర ఉద్యమ ఫలితంగా వెలువరించిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నివాస అర్హతను తగ్గించడంతో వేలాది మంది స్థానికేతరులు తెలంగాణ ఉద్యోగాలలో ప్రవేశించడం మొదలైంది. ఇదే విషయాన్ని జయ భార్గవ్ రెడ్డి కమిటీ, గిర్ గ్లానీ కమిషన్లు కూడా నిర్ధారించాయన్నారు. తెలంగాణ ఉద్యోగాలలో జరుగుతున్న అన్యాయాలపై తెలంగాణ ఉద్యోగ సంఘాలు ఎన్నోసార్లు ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసిన స్పందించకపోవడంతో సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రయోజనాలు రక్షించుకోవడం కష్టమని భావించి ఉద్యోగ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నాయన్నారు.

తెలంగాణ సాధన కోసం అనేక రాజకీయ పార్టీలు పురుడు పోసుకుని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములయ్యాయన్నారు.

మలిదశ తెలంగాణ ఉద్యమం కొత్త పుంతలను తొక్కిందన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కవులు, సాహితీవేత్తలు, మేధావులు, విద్యార్థులు, కళాకారులు, సాంస్కృతిక ప్రతినిధులు కీలకపాత్ర వహించారని ,తెలంగాణలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ అస్తిత్వం, చైతన్యాన్ని వ్యాప్తి చేయడానికి తోడ్పడ్డారని ,తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ రీతుల్లో ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో వీరు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సమాజంలోని కవులు, రచయితలు, కళాకారుల్ని ఒక వేదిక వైపు తీసుకువచ్చిందన్నారు.

ఇదే సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమానికి కేంద్రం బిందువుగా మారి తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధించే వరకు ఎన్ని అవరోధాలు ఎదురైనా విద్యార్థులు తమ ఉద్యమాన్ని వివిధ పద్ధతులలో కొనసాగిస్తూనే వచ్చారు. శ్రీకాంతాచారి, యాదగిరి మొదలుకొని వందలాది మంది విద్యార్థులు, యువకులు బలిదానాలు చేసుకోవడం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కంటతడి పెట్టించి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు కూడగట్టిందన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఏర్పడి, 2011వ సంవత్సరం ఫిబ్రవరి 17 నుండి మార్చి 1 వ తేది వరకు 13 రోజులు సహాయ నిరాకరణ, పెన్డౌన్ సమ్మెల నిర్వహణ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ ఉద్యోగ సంఘాల ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించారన్నారు.

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో 2011 సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 24 వరకు 42 రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది సింగరేణి కార్మికులు, ఆర్టీసీ, విద్యుత్తు, సెక్రటేరియట్, జిల్లా, మండల, గ్రామ స్థాయి ఉద్యోగులందరితో పాటు సబ్బండవర్గాల ప్రజలు సకలజనుల సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు.

న్యాయవాదులు కూడా ఉద్యమంలో నేరుగా పాల్గొంటూ ఉద్యమకారులపై పెట్టే తప్పుడు కేసులకు వ్యతిరేకంగా కోర్టుల్లో వాదించి వారికి నైతిక బలాన్ని ఇచ్చారన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమైన మిలియన్ మార్చ్ కార్యక్రమం. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో 10 మార్చి 2011 హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పైన లక్షలాది మంది ఉద్యమకారులతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా విజయవంతంగా నిర్వహించి ఉద్యమ తీవ్రతను ప్రపంచానికి తెలియచెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి స్వచ్ఛందంగా పాల్గొన్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రజల ఆకాంక్షను గమనించిన కేంద్రంలోని కాంగ్రెస్ అమ్మ సోనియమ్మ సారథ్యంలో తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొని డిసెంబర్ 9, 2009 నాడు కేంద్ర మంత్రి చిదంబరం చేత అధికారిక ప్రకటన చేసిందన్నారు.ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుంచి, అక్కడి బలమైన నాయకుల నుంచి ఎంత వ్యతిరేకత ఎదురైనా, చలించకుండా సోనియమ్మ తను ఇచ్చిన మాట కోసం తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా, ఎన్ని సమస్యలు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదని అన్నారు.సబ్బండ వర్ణాలు సకల తెలంగాణా జనుల అభీష్టాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులోని ఉభయ సభలు, రాష్ట్రపతి ఆమోద ముద్రను సాధించిందన్నారు.

ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య%శీ% అన్నారు. జిల్లాలో 28 డిసెంబర్ 2023 నుండి 06 జనవరి2024 వరకు 8 రోజులు ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి 499 గ్రామ పంచాయతీలలో ఎంపీడీవోలు 23 బృందాలుగా, తాసిల్దారులు 25 బృందాలుగా, 5 మున్సిపాలిటీలో 15 బృందాలుగా ఏర్పడి ప్రజల నుండి జిల్లా వ్యాప్తంగా మొత్తం 3 లక్షల 25 వేల 214 దరఖాస్తుల స్వీకరించడం జరిగిందన్నారు.

మహా లక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 88 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోగా తద్వారా మహిళలకు 2991 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2 కోట్ల 72 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాలు ఉపయోగించుకున్నారన్నారు. దీని ద్వారా మహిళలకు 100 కోట్ల 39 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పగడ్బందీగా అమలు చేయడంతో పాటు ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలో 17 వేల 261 మంది పేదలు చికిత్స పొందగలిగారని అన్నారు.ఇందుకు గాను ప్రభుత్వం 38 కోట్ల 44 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగి%శీ%దన్నారు.ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ గృహాలు నిర్మించ తలపెట్టామన్నారు. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు.

మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ పథకం కింద జిల్లాలో 1 లక్ష 67 వేల 872 మందికి లబ్ధి చేకూరుతుందని ,ఇప్పటివరకు 1 లక్ష 65 వేల 912 మంది వినియోగదారులకు 3 లక్షల 23 వేల 12 గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ చేయడం జరిగిందన్నారు.. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల 24 లక్షల రూపాయల సబ్సిడీ అందించిందన్నారు.

గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 89 వేల 806 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ పథకం కింద ప్రభుత్వం 28 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసిందన్నారు.

మన జిల్లాలో మూడు విడతలలో రుణమాఫీకి అర్హులైన 1 లక్ష 2 వేల 75 మంది రైతులకు 839 కోట్ల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.

రాష్ట్రంలోని మహిళలందరినీ 5 సంవత్సరాలలో కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ జీవనోపాధి పెంపొందించే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళాశక్తి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకంలో భాగంగా 14 రకాలైన మైక్రో ఎంటర్ప్రైజెస్, డైరీ, స్టిచ్చింగ్, పౌల్ట్రీ మదర్ యూనిట్స్, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ యూనిట్స్, ఫిష్ రిటైల్ అవుట్లెట్ యూనిట్స్, మిల్క్ పార్లర్ యూనిట్స్, మీసేవ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్స్, మహిళా శక్తి క్యాంటీన్, సోలార్ యూనిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్, కస్టం హైరింగ్ సెంటర్, మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను 18 వేల 788 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు 165 కోట్ల రూపాయలతో జీవనోపాదులు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయడం జరుగుతుందన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన చేస్తూ పోలీసులు ప్రజలతో మమేకమయ్యేలా ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.





# ఆయురారోగ్యాలతో ఉండాలి

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎలుముల దేవరాజు

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మంగళ వారం రోజున మండల కేంద్రములో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎలుముల దేవరాజు ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి కాశ్మీర్ సమస్య 370 ఆర్టికల్ రద్దు చేయడం గొప్ప విషయమన్నారు.కరోనా కష్ట కాలంలో నిరుపేదలే నా కుటుంబమని ఇప్పటివరకు గరీబ్ కళ్యాణ యోజన పథకం(ఉచిత బియ్యం) ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. హిందువుల చిరకాల కోరిక ఐన అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టడం చరిత్రాత్మకమైనదని అన్నారు.ఈ దేశ రక్షణ వ్యవస్థలో భాగంగా అధునాతన ఆయుధాలు కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానంలోకి

తీసుకురావడం వల్ల ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ కే దక్కుతుందని చెప్పారు. ప్రధానమంత్రి పదవి చేపట్టిన నాటి నుండి ఈ దేశానికి ఉపయోగపడే చాలా పనులు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రోశయ్య, జిల్లా నాయకులు మొగుళ్ళ మల్లేశం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవి, యాదగిరి, సురేష్, సదానంద రెడ్డి, చంద్రకుమార్, కరుణాకర్, నాగరాజు, శివాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మురళి గౌడ్ జన్మదిన వేడుకలు



నర్సాపూర్ మేజర్ న్యూస్ : శివంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన మురళి గౌడ్ జన్మదిన వేడుకలు నర్సాపూర్ పట్టణంలో వృద్ధాశ్రమంలో వృద్దులకు జన్మదిన సందర్భంగా పండ్లను పంపిణీ చేసి అన్నదానం చేసి ఆశ్రమంలో కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# కూటిగల్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్ : దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన అమరులను స్మరించుకుంటూ అమరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అమరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆరే వెంకటయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరుల స్థూపం నుండి గ్రామ శివారులో ఉన్న తూటాల మర్రి చెట్టు వరకు వెళ్లి మర్రిచెట్టు వద్ద నాడు నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరలకు ఎదురొడ్డి ఒకే రోజు అమరులైన 36 మంది అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల సత్తయ్య, పాకాల హరి భూషణ్,పాకాల వెంకన్న,సిరిగిరి ఉప్పలయ్య సిరిమల్ల సత్తయ్య,దాసారం బాలకృష్ణ,సిరిమల్ల శ్రీనివాస్,ఆరే ఏలేందర్,బూరుగు సుధాకర్,శ్రీరాముల ప్రశాంత్,శ్రీరాముల భరత్,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అక్బర్ పేట-భూంపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోతె గ్రామంలో మంగళ వారం రోజున పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప ఆలయాలైన శ్రీ అభయాంజనేయస్వామి,జ్ఞాన సరస్వతిదేవి,సంతాన నాగ దేవత ఆలయాల్లో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అలాగే హనుమాన్ యజ్ఞంను ఆలయ ధర్మకర్త భాస్కర్ పంతులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,నర్సింహారెడ్డి, మాట్లాడుతూ ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించామని గ్రామంలోని అడపడుచులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి మంగళహారతులతో తరలిరావడం జరిగిందని అన్నారు. ఆంజనేయస్వామికి మహాభిషేకం,తరువాత మహారుద్రాభిషేకం,జ్ఞాన సరస్వతి దేవికి కుంకుమార్చన,శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగిందని అధికసంఖ్యలో దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి,జిల్లాల నుండి గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చిమొక్కులు తీర్చుకున్నారని అన్నారు. భక్తులందరికీ ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను వారికి వారి కుటుంబానికి భగవంతుడు అన్ని విధాల ప్రసాదించాలని కోరారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించగా ఆలయకమిటి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ పంతులు, మహాదేవ్,ఆలయ కమిటీసభ్యులు బాలకిషన్, కాపర్తి నాగభూషణం,కాపర్తి కృష్ణమూర్తి,గడ్డం స్వామి,లిఖిత్,భిక్షపతి, అంజయ్య, నర్సింహారెడ్డి,పరశరాములు, ఎల్లారెడ్డి,ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషితోనే క్రీడాకారులు రాణించారు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ఈనెల 14-15 వరకు రమ్య గ్రౌండ్ కూకట్ పల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ (అండర్-15) పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభను కనబర్చడం జరిగిందని మెదక్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య మంగళ వారం రోజున మండల కేంద్రములో విలేకరులతో మాట్లాడారు. బాలుర జట్టు బాలికల జట్టు అద్భుతంగా రాణించారని అన్నారు.ఆది నుంచి రసవత్తరంగా సాగిన ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు గతం లో కంటే మంచి ప్రతిభను చూపించి బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు.బాలికల జట్టు కూడా 3వ స్థానం లో నిలవడం ఎంతో గర్వ కారణమని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ,అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు,అసోసియేషన్ బాధ్యులు శ్రీనివాస రెడ్డి,పాశ, శరణప్ప జిల్లా అసోసియేషన్ బాధ్యుల నిరంతర ప్రోత్సాహం తో క్రీడాకారులు రాణించడం జరిగిందన్నారు. సీనియర్ నేషనల్ ప్లేయర్స్ కిరణ్, వాసు మరియు జలీల్, సంకల్ప వెల్ఫేర్ సభ్యులకు,జిల్లా క్రీడాకారులకు,క్రీడాభిమానులకుఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలతోపాటు ధన్యవాదములు తెలిపారు.

# బిఆర్ఎస్ అధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసనలు





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయం లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థానం లో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం పై బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గం లో హరీష్ రావు పిలుపు మేరకు మంగళ వారం రోజున నియోజకవర్గం లో పల్లె పల్లెలో తెలంగాణ తల్లి కి పాలభిషేకం నిర్వహించి నిరసనలు చేశారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి ఎలాంటి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహం ఎలా పెడతారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ అస్తిత్వానికి అడుగడుగునా అవమానం జరుగుతుందనీ అవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ వైభవంగా ఉండేదన్నారు. నారాయణ రావు పేట : మండల పార్టీ అధ్యక్షులు కొనయ్య ఎల్లయ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రం లో, ఇబ్రహీంపూర్ లో, లక్ష్మి దేవి పల్లి, బంజేరు పల్లి, కోదండ రావు పల్లి, మాటిండ్ల, గోపులా పూర్, మల్యాల, గుర్రాల గొంది, జక్కపూర్ గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

నంగునూర్ : మండలం లో పార్టీ అధ్యక్షులు అనాగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మండల కేంద్రం లో తెలంగాణ తల్లి కి పాలాభిషేకం నిర్వహించారు.. సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల అధ్వర్యంలో మండల కేంద్రం లో, గట్ల మల్యాల, ఖాతా కొండం రాజు పల్లి గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.

చిన్నకోడూరు : మండలం లో పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో లో మండల కేంద్రం లో, అదేవిదంగా పలు గ్రామాల్లో తెలంగాణ తల్లి కి పాలభిషేకాలు నిర్వహించారు.

సిద్దిపేట రూరల్ : మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ, సీనియర్ నాయకులు చందర్ రావు ఆధ్వర్యంలో రాఘవ పూర్ గ్రామం లో అదేవిదంగా మండలం లోని పలు గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పలాభిషేకాలు నిర్వహించారు.

సిద్దిపేట అర్బన్ : మండలం లో ఐక్రీ చెప్యాల నాంచారు పల్లి గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు..

## ఖైరతాబాద్ మహా గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న బొల్లారం నాయకులు

జిన్నారం మేజర్ న్యూస్:నగరంలోని ఖైరతాబాద్ 70 అడుగుల శ్రీ సప్తముఖ శక్తి మహాగణపతి నిమజ్జన శోభాయాత్రలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి'లు మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తజన సమూహంలో శోభాయాత్రగా నిమజ్జనానికి తరలి వెళ్లారు.గణపతి బొప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్'కి నినాదాలతో నిమజ్జన సంబరాలు అంబరాన్ని తాకాయి.నిమజ్జన కార్యక్రమంలో ప్రతి యేడు పాల్గొనడం పై అనిల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖైతబాధ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ , చందు, మహేందర్ , ప్రవీణ్ , మున్సిపల్ వాసులు దిగంబర్ , సురేష్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకునికి 101 రకాల నైవేద్యాల సమర్పణ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని మాధవ్ నగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద వినాయకుడికి 101 రకాల స్వీట్లను వంటకాలను మంగళవారం మహిళలు నిర్వాహకులు సమర్పించారు.. ప్రత్యేకంగా పలు రకాల స్వీట్ల తో పాటు వివిధ రకాల వంటకాలను తయారుచేసి స్వామివారికి సమర్పించారు.. వివిధ రకాల పూలతోపాటు నైవేద్యాలను సర్వంగ సుందరంగా అలంకరించి స్వామివారి ముందు ఉంచారు..

## చెరువులు కుంటలు ఆక్రమణలో ఉన్నవారు స్వచ్ఛందంగా వైదొలగాలి

: మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



పెద్ద శంకరంపేట్ : మేజర్ న్యూస్ పెద్ద శంకరంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కుంటలు చెరువుల లో ఆక్రమణలో ఉన్నవారు వెంటనే స్వచ్ఛందంగా వైదోలాగాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్ దానం పల్లి నారా గౌడ్ లు పేర్కొన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. ఎఫ్ టి ఎల్. బఫర్ జోన్.. ఫీడర్ ఛానల్. గొలుసుకట్టు కాలువలు వద్ద భూములు ఆక్రమణ చేసిన వారు స్వచ్ఛందంగా ఆ ప్రాంతం నుండి వైదొలగి ప్రభుత్వానికి సహకరించాలని వారు సూచించారు .. లేనిచో ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల గౌడ్.. సాయి రెడ్డి. రోమాల సాయిలు.. పునయ్య. వసీం. గాజు కుమార్ వెంకటేశం కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

### పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ప్రధాని జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు. పెద్ద శంకరంపేట్.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మంగళవారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణమే ధ్యేయంగా భారతదేశ అభివృద్ధికి ప్రధానమంత్రి నిరంతరం కృషి చేస్తున్నాడని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేదశ్రీ.. వైద్యులు శ్రీనివాస్.. వైద్య సిబ్బంది యాదయ్య.



బుగుడాల సాయిలు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండల శ్రావణ్ కుమార్.. నాయకులు మంగళ కృష్ణ వెంకయ్య నారాయణ భూమేష్ రమేష్ శివ సాయిలు వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ..

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : . ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మంగళవారం అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.. తాసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్.. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా.. పి హెచ్ సి లో మండల వైద్యాధికారి వేదశ్రీ.. పంచాయతీ కార్యాలయంలో ఈవో వెంకట రాములు ఆయా కార్యాలయం వద్ద అధికారులు జాతీయ జెండాలని ఎగరవేశారు..



ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సరళ స్వరూప.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. వేణుగోపాల్ గౌడ్ అలుగుల సత్యనారాయణ. సుభాష్ గౌడ్.. నర్సింలు చారి.. పున్నయ్య లక్ష్మణ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## పేటలో ఘనంగా విశ్వకర్మ మహోత్సవం

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట లో మంగళవారం విశ్వకర్మ మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. పేటలోని స్వర్ణకార సంఘ భవనంలో ఉదయం నుండి ప్రత్యేక హోమం యజ్ఞం.. విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో యువకులు పట్టణ పురవీధుల గుండా జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ అంటూ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం బాయ్ కాడి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాయికాడి నర్సింలు చారి.. కాజిపల్లి సంతోష్ కుమార్.. గౌరవ సలహాదారులు బలరాం లక్ష్మణ్.. అన్నారం సత్యనారాయణ.. బాయికాడి రాములు.. నాగభూషణం. ఉపాధ్యక్షులు అన్నారం మురళీ చారి. నాగరాజు.. కోశాధికారి మెల్ల జలంధర్.. విశ్వంభర్ .. రాజు. గిరిబాబు.. నరేష్ మధు.. మహేష్ శ్రీనివాస్ చారి అధిక సంఖ్యలో యువకులు.. స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు..



## పేటలో బిజెపి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్..

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ జాతీయ జెండా ఎగరవేశారు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో సెప్టెంబర్ 17 1948లో హైదరాబాద్ తెలంగాణ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. మంగళ కృష్ణ. వెంకయ్య నారాయణ భూమేష్ శివ సాయిలు రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర సచివాలయానికి తెలంగాణ అమర జ్యోతికి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే చర్య అని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన చర్యకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని గుండారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్,వైస్ చైర్మన్ కచ్చు రాజయ్య,హన్మాండ్ల లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,బిగుల్ల మోహన్,సుదర్శన్,రాజ మహేందర్ రెడ్డి,దేవయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## -ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ
## -మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం



బెజ్జంకి,సూర్యన్యూస్: మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి సముచిత స్థానం కల్పించి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అంతకు ముందు సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్,బోనాల మల్లేశం,బండిపల్లి రాజు,మచ్చ కుమార్,నల్ల చంద్రారెడ్డి,నర్సయ్య,మాతంగి అనిల్,కనకయ్య,చాడ మౌనిక,సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పదోవార్డులో వర్షాలతో గుంతల మయంగా మారిన రోడ్డును సొంత నిధులతో వార్డు కౌన్సిలర్ నరసింహారాజు మరమ్మత్తులు చేయించారు. ఇటీవల కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహరాజు ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని విధాల అండగా ఉంటానన్నారు. సోమవారం బీరప్ప బస్తీలోని రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారి ఇబ్బందులను తొలగించేందుకు సొంత నిధులతో మట్టి పోయించి గుంతలను పూడ్చివేసినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో స్థానికులు రవీందర్ రెడ్డి, బస్తీవాసులు

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




బెజ్జంకి,సూర్యన్యూస్: సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన ఎంతోమంది త్యాగాల ప్రతిఫలమే నేడు సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడమేనన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ,పార్టీ ఆయా విభాగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది మరియు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ నుండి ఇందిరానగర్ సాయిబాబా వరకు ర్యాలీ తీయడం జరిగినది గద్దర్ సర్కిల్ వద్ద స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ఈ సేవ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఇట్టి ర్యాలీలో మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ యం లలిత సోమిరెడ్డి మరియు వైస్ చైర్మన్ రాములు గౌడ్ మరియు కౌసర్లు కోఆప్షన్స్ సభ్యులు పాల్గొనడం జరిగింది ఇటీవల మన తెల్లపూర్ మున్సిపల్ విలీనం అయినటువంటి గ్రామాలు ముత్తంగి, పాటి, ఘన్పూర్, పోచారం, కర్ధనూర్ గ్రామాలకు సంబంధించిన మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, తెల్లపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి %రాజు% మౌనిక వార్డు అధికారులు మరియు సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన కౌన్సిలర్ నరసింహా రాజు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పదో వార్డ్ మల్లికార్జున్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను వార్డ్ కౌన్సిలర్ నరసింహారాజు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నరసింహా రాజును స్థానికులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీధర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలం జాలపెల్లి గ్రామానికి చెందిన యాసరేని నరసింహులు 40 సంవత్సరాలు హైదరాబాదులో ఓ ప్రైవేట్ స్కూల్లో వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు ఇటీవల అకస్మాత్తుగా నీటి సంపులో పడి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు, ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు, ఇద్దరు కుమారులు నంగునూరు ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్పందించి ఆయన కుటుంబానికి మంగళవారం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నంగునూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తహశీల్దార్ జి .సరిత జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు








**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. త్యాగాల ఫలితమే తెలంగాణ అని, ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలనయంత్రంగానికి అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : బెల్ టౌన్షిప్ లో గల శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ విరాట్ దేవాలయంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలకు హాజరైన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి . అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విశ్వకర్మ దేవాలయానికి తన వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వకర్మ సంఘాం నాయకులు దేవేంద్ర చారీ,ఫని,ప్రసాద్, విష్ణు,మాయబ్రహ్మ,చెంచయ్య,ప్రభాకర చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

రేగోడు సూర్య -మేజర్ న్యూస్: ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలను మంగళవారం రేగోడు లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో సీత రావమ్మ ,ఆర్ఐ ఫెరోజ్ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అమ్మ వారి పల్లకి సేవ



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా మంగళవారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో , పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మెదక్ ఆర్డీవో రమాదేవి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : స్థానిక మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్డీవో రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

కొల్చారం మేజర్ న్యూస్. : మెదక్ జిల్లా కుల్చారం మండలంలో విశ్వకర్మ జయంతి ఘనంగా జరుపుకున్నారు జెండా ఎగురవేసి దివ్య వాసు శిల్పి విశ్వకర్మలకు మూలాధారమైన సృష్టికర్తను గుర్తు చేసుకున్నారు సకల ప్రాణికోటిని సృష్టించు జగత్పతి విశ్వకర్మ యొక్క ఆవిర్భావం ఈ సృష్టికి పూర్వమే స్వయంభూవుగా వెలసిన రూపమే విశ్వకర్మ .అసలు విశ్వకర్మలు అంటే ఎవరు. వీరి పూర్వాపరాలు ఏమిటి . అని పరిశీలిస్తే .పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో,పది చేతులతో స్వయంభూగా అవతరించిన రూపం వీరిది. పుట్టుక,ఆకారం లేకుండా స్వయంభూగా వెలసిన ఈ విశ్వకర్మ భగవానుని పూజ చేయటకొరకు పంచభూతాత్మకమైన ఈ సృష్టికి ఒక ఆకారంగా ఐదు ముఖాలతో రూపాన్ని ఏర్పాటు చేసుకు కారణం గాజగత్తుకు సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవాన్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో స్థానిక కాళికాదేవి ఆలయంలో కడు వైభవపీతంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భ విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ ఎంతో విశిష్టత ఉంది నిజాంకద హస్తాల నుండి తెలంగాణకు విముక్తి లభించిన రోజు మరియు మన ప్రధానమంత్రి నరే మోడీ గారి జన్మదినం కూడా ఈరోజే విశ్వకర్మ జయంతి కూడా ఈరోజు నిజానికి విశ్వా ఆర్కిటెక్ విశ్వకర్మనే ఉత్తరాదిదేశాలలో కార్మిక దినోత్సవాన్ని ఈ రోజే జరుపుకో%శీ% టా నిజమైన కార్మిక దినోత్సవం సెప్టెంబర్ 17ననే జరుపుకోవాలని ఇట్టి విశ్వకర్మ జయం ప్రభుత్వపరంగా జరపాలని విశ్వకర్మ జయంతిరోజును సెలవుదినంగా సెలవు దిన ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము తెలంగాణ సిద్ధించినది అంటే విశ్వకర్మ జాతికి సంబంధించిన ప్రొఫెసర్ జయశంకర్ సారు మరియు మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి యొక్క ఆత్మ త్యాగము వలన సిద్ధించినప్పటికీ గత ప్రభుత్వం గుర్తించలేదు ప్రస్తుత ప్రభుత్వమైన విశ్వబ్రాహ్మణులను గుర్తించి రూపాయలు 2000 కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వకర్మలకు 50 సంవత్సరములు నిండినవారికి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలోఅధ్యక్షులు: మనోబ్రహ్మ శ్రీనివాసచారి ఉప అధ్యక్షులు: ప్రభాకర్ చారి దశరథం చారి పాండురంగా చారి వీరస్వామి చారి నర్సింలు చారి ఈశ్వర్ చారి కరుణాకరిచారిజి

# రామచంద్రారెడ్డి నగర్ వినాయకుని లడ్డు ఏ 4.21 లక్షలు

- మహిళా లడ్డు రూ.2 లక్షలు
- జనరల్ లడ్డు రూ. 2.21 లక్షలు



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం డివిజన్ లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో వినాయకుని రెండు లడ్లు 4.21 లక్షలు పలికాయి. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయకుని నవరాత్రి ఉత్సవాలు అందరూ కలిసికట్టుగా జరుపుకుంటారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజు కాలనీవాసుల సమక్షంలో రెండు లడ్లు ఒకటి ప్రత్యేకంగా మహిళలకు మరొకటి జనరల్ లడ్డుగా వేలం వేస్తారు. జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్ సతీమణి తాళ్ళ పద్మ కుమార్ గౌడ్ 2 లక్షలకు మహిళ లడ్డును చేజిక్కించుకున్నారు. జనరల్ లడ్డును కాలనీవాసులు పెద్దమైల్ వెంకట్ రెడ్డి విజయ దంపతులు 2.21 లక్షలకు దక్కించుకున్నారు. లడ్డులను దక్కించుకున్న వారికి స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి అందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం వినాయకుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నృత్యాలు, డప్పు వాయిద్యాలతో శోభాయాత్రను ఘనంగా సాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నగేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ మహిళలు, సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పాంపాడ్ షాపూర్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహగారికి విజ్ఞప్తి కోరిన షాపూర్ యువకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రాయికోడ్ మండల షాపూర్ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కలిసి మహభత్ పూర్ నుండి పాంపాడ్ గ్రామం వరకు గలా ఉన్న బిటి రోడ్డును గత 15 సంవత్సరల నుండి నేటి వరకు ఒక్కసారి కూడా కనీస మరమ్మతులు చేయలేరు షాపూర్ మరియు పంపాడు గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మెయిన్ రోడ్డు వరకు వెళ్లడానికి నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కిలోమీటర్ల మేర ప్రయణమే కానీ కనీసం 30 నిమిషాల సమయం వరకు పడుతుంది దీని వల్ల నిత్యం ఆయా రూట్లో తిరిగే స్థానిక ప్రజలు నరకయాతన పడుతున్నరు అన్ని యువకులు మంత్రి గారికి విన్నవించుకున్నారు షాపూర్ గ్రామానికి చెందిన యువకులు మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు మంత్రి దామోదర్ రాజనర్సింహ వారికి సానుకూలంగా స్పందించి త్వరలో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అందుకు వారు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా బిఆర్ఎస్ విమోచన దినోత్సవం

## మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతిసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం పై నిరసన తెలియజేస్తూ మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు, నాయకులు కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బురాన్, సత్తార్, మామిండ్ల అనిల్ కుమార్, కుమ్మరి చెలిమెల జయరాం, తలారి బాలేష్, కిష్టాపూర్ రవి, తాటి విశ్వం, నాని, బంధేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో స్వేచ్ఛ తాహి సేవ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం లో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ , మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయిజ్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో స్వచ్ఛత ప్లెడ్జ్. చేయించారు, మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత అలాగే చెత్త రహిత భారతదేశాన్ని తయారు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు, కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా కుమ్మరి రఘుపతి చింత రవీందర్ రెడ్డి జిన్న భగవాన్ రెడ్డి జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, విద్యార్థులు మరియు ప్రజలు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులుగా పనిచేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

## - మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడు మోడల్ స్కూల్- జూనియర్ కాలేజీ లోఅవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులుగా పనిచేయుటకు కోసం ఈనేల18వ తేదీ వరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు రేగోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ మంగళవారం తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిజిటి, పోస్టుకోసం పిజి, బిఈడి, టిజిటి పోస్టుకోసం డిగ్రీ, బిఈడి అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు అని తెలిపారు. ఖాళీల వివరాలు పిజిటి పోస్టులు, మ్యాథ్స్ (1), బాటనీ (1), జూవాలజీ (1), ఫిజిక్స్ (1), కెమిస్ట్రీ (1), కామర్స్ (1), సివిక్స్ (1), ఎకనామిక్స్ (1), టిజిటి పోస్టులు, మ్యాథ్స్ (1), సైన్స్ (1), సోషల్ (1), ఇంగ్లీష్ (1). ఆసక్తి గలవారు.ఫోన్ నెంబర్: 9642366871కు సంప్రదించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# రైతన్నా ....రా... కదలిరా...



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : రుణమాఫీ కానీ రైతుల కోసం నేడు మిరుదొడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రైతుల%శీ%దరు కదలి రావాలనీ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం రోజున మండల కేంద్రములో ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని నిరసిస్తూ చేపట్టే కార్యక్రమానికి ప్రతి రైతు కదలి రావాలనీ కోరారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణ పాఠం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.లేని పోని కొర్రీలతో రైతులను ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు.రైతుల కోసం నిర్వహించే ధర్నాకు ప్రతి రైతు రావాలనీ కోరారు.

# నూతన ఎస్సైని సన్మానించి స్వాగతం పలికిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలానికి నూతనంగా ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.నారాయణ ను మంగళవారం నాడు పలువురు కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువలతో సన్మానించి స్వాగతం పలకడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్సై వారితో కాసేపు ముచ్చటించి పలు విషయాలను తెలుసుకుని,అలాగే ఎవరైనా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన తమకు తెలపాలని సూచించారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎసయ్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సంగమేశ్వర్ పాటిల్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మద్దూరు/మేజర్ న్యూస్ : మండలంలోని లద్నూర్ గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘం అధ్యక్షుడు అన్నోజ్ కనకాచారి మాట్లాడుతూ పంచ శిల్పాలు సృష్టించింది విశ్వకర్మలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అన్నోజ్ భాస్కర్ సంఘం సభ్యులు కృష్ణమూర్తి సలేంద్రి సుధాకర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.